క్లుప్తంగా

డీఆర్‌డీఓకు సన్మానం



చిల్పూరు : డీఆర్‌డీఓగా బాధ్యతలు చేపట్టిన మొగిలప్పను శుక్రవారం ఉపాధి హామీ పథకం ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఏపీఓ మోహన్‌రావు, పల్లగుట్ట, మల్కాపూర్, ఫత్తేపూర్ పంచాయతీ కార్యదర్శులు బాపు నాయక్, పన్నీరు మధుసూదన్, పెళ్లి హరిప్రసాద్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



జనగామ రూరల్: తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా ఆస్పత్రి ఆవరణలో జిల్లా కోకన్వీనర్ బైరుపాక శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఎండీ.ఖాజా షరీఫ్, డాక్టర్ సుగుణాకర్‌రాజు, ఎండీ.నదీమ్, హెడ్ నర్సు స్వరూపరాణి, లక్ష్మి, స్వర్ణలత, నాగమణి, అరుణ, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే టీఎన్‌జీఓ జిల్లా కార్యాలయంలో ఇంటర్మీడియట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణస్వామి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గందమల్ల అబ్బసాయిలు, డీఐఈఓ బైరి శ్రీనివాస్, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఖాజా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు వీడ్కోలు

పాలకుర్తి టౌన్ : చెన్నూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పని చేసిన పోతుగంటి నర్సయ్య మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలకు బదిలీ కావడంతో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు వీడ్కోలు సమావేశంలో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్ది, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా కృషి చేసిన నర్సయ్య సేవలు మరువలేనివని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ అన్నారు.

ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

జనగామ రూరల్ : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, నిడిగొండ శ్రీనివాస్, బనుక శివరాజ్, కామిని జయ, వంగాల కళ్యాణి, సిద్దిరాములు, వంగాల మల్లారెడ్డి, జయా మల్లేష్, విజయలక్ష్మి, ప్రభాకర్, శివరాత్రి కుమార్, శాగ ప్రమీల, ప్రవీన్, ప్రకాశ్ శివరాజ్ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

లింగాలఘణపురం : మండలంలోని కుందారం గ్రామానికి చెందిన గిట్ట వెన్నెల(23) శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. వెన్నెలకు ఐదేళ్ల క్రితం రఘునాథపల్లి మండలం కోమల్లకు చెందిన గిట్ట మల్లయ్యతో వివాహం జరిగింది. ఐదు రోజులే అత్తగారింట్లో ఉన్న వెన్నెల తిరిగి తల్లిగారింటికి వచ్చి ఇక్కడే ఉంటుంది. తనకు మరో పెళ్లి చేయాలని తల్లిదండ్రులతో తరుచుగా గొడవ పడేది. కొద్ది రోజులు ఆగు చూస్తామని చెప్పడం తప్ప మరో సంబంధం చూడలేదు. దీంతో మనస్తాపం చెందిన వెన్నెల శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి తన తమ్ముడు రాజుకు ఫోన్ చేసి తాను పురుగుల మందు తాగానని చెప్పింది. వెంటనే రాజు ద్విచక్రవాహనంపై జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నివాళి

కొడకండ్ల : పాకాల గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దోనాల శ్రీనివాస్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం శ్రీనివాస్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను వారు పరామర్శించారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి

దేవరుప్పుల : మండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాషిపాక ఐలయ్య మృతి చెందినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి తెలిపారు. ఐలయ్య మృతి పట్ల మండల నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

దేవరుప్పులలో..

మండల కేంద్రానికి చెందిన ఈటూరి అనసూయమ్మ(90) శుక్రవారం మృతిచెందింది. కాగా అనసూయ మృతదేహంపై పలు పార్టీల నాయకులు, విలేకరులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫోన్‌లో పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

కొడకండ్ల: పండ్లు పంపిణీ చేస్తున్న కోటేశ్వర్



రఘునాథపల్లి: కోమళ్లలో ..



జనగామరూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



యువతకు స్ఫూర్తి..వివేకానందుడు

బలమే జీవనం.. బలహీనతే మరణం, ఇనుప కండరాలు.. ఉక్కు నరాలు కలిగిన యువత దేశానికి ఎంతో అవసరమని యువతకు స్ఫూర్తినిచ్చిన స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఆయా మండలాల్లో స్వామి వివేకానందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

- సాక్షి నెట్‌వర్క్



నర్మెట: వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



లింగాలఘణపురంలో..



దేవరుప్పుల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



జనగామ రూరల్: లక్ష్మీబాయికుంటలో..



జనగామ రూరల్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



జనగామ: ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో ముగ్గుల పోటీలో పాల్గొన్న ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు

జనగామ : జనగామలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల (రంగోళీ) పోటీలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో వందలాది మంది విద్యార్థినులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదులు, సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ చేతుల మీదుగా బహుమతులను అందించారు. జనరల్ సెక్రటరీ రాజయ్య, బార్ అసోసియేషన్ కార్యదర్శి రాజయ్య, చెరుకు చంద్రశేఖర్, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



జనగామ: జిల్లా కోర్టులో ముగ్గుల పోటీలో పాల్గొన్న జడ్జి, న్యాయవాదులు

సెయింట్ మేరీస్‌లో..

జనగామ రూరల్: సంక్రాంతి పండుగను పురస్కరిచుకొని శుక్రవారం పట్టణంలోని స్థానిక నెహ్రూ పార్క్ వద్ద గల సెయింట్ మేరీస్ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

పాలకుర్తి టౌన్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా పంచగుళ్ల వద్ద లయన్స్ క్లబ్ సేవా భారతి, అంతర్జాతీయ ఆర్యవైశ్య సంఘం, సుధా టెక్నోస్కూల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు లయన్స్ క్లబ్ జిల్లా ఉప గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్ గుప్తా, ఎర్రబెలి రాఘవరావు, సీఐ విశ్వేశ్వర్, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజయిన్ చైర్మన్ రాపాక విజయ్, జెడ్పీటీసీ పుస్కురి శ్రీనివాస్‌రావు,ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న, ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, డాక్టర్ ఎం. బుచ్చిరెడ్డి, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, గంగు కృష్ణమూర్తి, మాచర్ల పుల్లయ్య, జోన్ చైర్మన్ నంగునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబురాలు

దేవరుప్పుల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



పాలకుర్తి టౌన్ : పాల్గొన్న మహిళలు,చిన్నారులు



దేవరుప్పుల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజు



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న రాపర్తి సోమయ్య

జఫర్‌గఢ్ : సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య కోరారు. మండల కేంద్రంలో సీపీఎం శాఖ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాలల్లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ధరణి పోర్టల్‌ను సవరించి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావడంతో పాటు రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం పార్టీ కార్యకర్తలు సమాయత్తం కావాలని ఆయన కోరారు.సమావేశంలో నాయకులు కాట సుధాకర్, భారతి, లక్ష్మి, తాటికాయల రేనా, కాట మాధవి, కోమల, రాజయ్య, మంచోజు నారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

రఘునాథపల్లి : ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కమిటీ సమావేశం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడారు. మండలంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీని మండలంలో మరింత పటిష్ఠ పర్చేలా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. సమావేశంలో నాయకులు పొదల నాగరాజు, మహేందర్, ఐలయ్య, అంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన



దేవరుప్పుల : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపడుతున్న వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవివర్మ అధ్యక్షత వహించగా సర్పంచ్ ఈదునూరి రమాదేవినర్సింహ్మారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కుమారస్వామి, డాక్టర్ మైదం శ్రీలక్ష్మి, హెచ్ఇఓ శ్యామ్‌సుందర్, ఎఇఓ సాగర్, ఐకేపీ సీసీలు, పోస్టల్ సిబ్బంది,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

యువత ముందుండాలి

- నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

నర్మెట : సామాజిక సేవా దృక్పథంతో యువత ముందడుగు వేయాలని నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, జాతీయ రచయిత రాజకీయ విశ్లేషకుడు రాక సుధాకర్ అన్నారు. జాతీయ యువజనోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా చేర్యాలలో టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మండలంలోని వెల్దండకు చెందిన రాక్‌స్టార్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులకు బెస్ట్ యూత్ అవార్డును అందజేసి మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని లక్ష్యసాధన దిశగా ముందడుగు వేయాలని సూచించారు. అనంతరం రక్తదానం చేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బొల్లం అవినాష్, కార్యదర్శి దామెర కళ్యాణం రాజు, ప్రధాన కార్యదర్శి దామెర నవీన్, కళ్యాణం మోహన్ బాష, కలకుంట్ల గణేష్, రాజు, బైరగోని పవన్, ఉపాధ్యాయుడు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఏవీఎన్ రెడ్డి

‘సమష్టిగా జాతరను దిగ్విజయం చేస్తాం’



చిల్పూరు ఆలయంలో పూజ చేస్తున్న నూతన కమిటీ

చిల్పూరు : స్థానిక ప్రజాప్రతినిధులు, కులసంఘాలు, ప్రజలు, అధికారులు, కమిటీ సభ్యులందరి సహకారంతో చిల్పూరుగుట్ట(మబ్బుగుట్ట) జాతరను దిగ్విజయం చేస్తామని జాతర కమిటీ చైర్మన్ బోళ్ల రాజ్‌కుమార్, వైస్ చైర్మన్లు తోట శ్రీనివాస్, శివరాత్రి సాలయ్య, పిట్టల జంపులు, వీరనారాయణ, జాతరగొండ రవి, వెంకటయ్య అన్నారు. శుక్రవారం చిల్పూరుగుట్ట ఆలయంలో సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, ఎంపీపీ సరితబాలరాజు, ఉప సర్పంచ్ మహేందర్, నాయకులు తాటి సునీల్, నారగోని రాజు, గనగోని రమేష్‌లతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జాతర ప్రాంగణంలో గద్దెల వద్ద పూజలు చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అనంతరం పూర్తి కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి గనగోని నవీన్‌కుమార్, కోశాధికారి దోకి శ్రీనివాస్, సహాయ కోశాధికారులు నారగోని వెంకన్న, రాజారపు వీరయ్య. ముఖ్య సలహాదారుడు భీమగోని శేఖర్, కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వాసు, పెండ్యాల దిలీప్, దామెర రాజు, కోటిలింగం, బోనగిరి రాములు, నారగోని రవి, దారం రాజు, రవీందర్, ఎల్లయ్య, శంకర్, దండిగ రాజయ్య, బ్రహ్మచారి, రాజయ్య, సమ్మయ్య, కనుకరాజు, అనీల్, గాదె రాజు, కలకోళ్ల రజనీకుమార్, సట్ల లింగయ్య, రమేష్, కుమారస్వామి ఎన్నికయ్యారు.

ఆలేటి ఎల్లవ్వ జాతరకు వేలం

పాలకుర్తి టౌన్ : మండలంలోని బమ్మెర గ్రామ శివారులోని ఆలేటి ఎల్లవ్వ జాతరను పురస్కరించుకొని శుక్రవారం వేలం పాట నిర్వహించారు. దీంతో ఆలయానికి రూ.1,30,000 ఆదాయం వచ్చినట్లు సర్పంచ్ జలగం నాగభూషణం తెలిపారు. 15వ తేదీ బండ్లు తిరుగుట, 16న బోనాలు, పట్నాలు ఉంటాయని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవం చేయాలని సర్పంచ్ కోరారు.

క్రీడలు గ్రామాలకు వారధి



పాలకుర్తి టౌన్ : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ముఖ్య అతిథులు



స్టేషన్‌ఘన్‌పూర్: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నఎమ్మెల్యే కడియం శ్రీహరి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్ : క్రీడలు గ్రామాలకు వారధిగా నిలవాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఛాగల్లు గ్రామంలో కడియం ఫౌండేషన్ సాయంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ముందుగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఛాగల్లు సర్పంచ్ పోగుల సారంగపాణితో కలిసి మొదటి రోజు క్రీడలకు హాజరైన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీహరి మాట్లాడారు. బెలిద వెంకన్న, పొట్లపల్లి శ్రీధర్ రావు, హిమబిందు, భాస్కుల సామేల్, చేపూరి ప్రభాకర్, అన్నెపు ఐలయ్య, కుమార్, కోతి రాములు, రాపోలు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

పాలకుర్తి టౌన్ : చదువుతో పాటు క్రీడలు అవసరమని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ అన్నారు. నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం జిల్లా ఉన్నత పాఠశాల మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, మహాత్మాగాంధీ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వ్యవస్థాపకుడు గంట రవీందర్, జెడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు హాజరయ్యారు. అనంతరం సీఐ మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలని అన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగయ్య, సర్పంచ్ యాకాంతరావు, రమేష్ శర్మ, మాచర్ల పుల్లయ్య, పీఈటీలు సోమమల్లు, శ్రీనివాస్, రాజన్న పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

బచ్చన్నపేట : క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్సై కంకాల సతీష్, బాండి అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో సర్పంచ్ భవాని శిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్, చెస్ సంక్రాంతి క్రీడల ప్రారంభోత్సవానికి శుక్రవారం ముఖ్య అతిథులుగా హాజరైవారు మాట్లాడారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గొల్లపల్లి మల్లేషం, వార్డు రాణి బెన్నీ, మహమూద్ పాల్గొన్నారు.



బచ్చన్నపేటలో..

నేడు, రేపు క్రీడా పోటీలు

రఘునాథపల్లి : మండలంలోని ఆంధ్రతండాలో నేడు, రేపు (శని, ఆది) మండల స్థాయి క్రీడా పోటీలను రిసె యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు హరికృష్ణ, శ్రీనివాస్, చింటు అన్నారు.ఈసందర్భంగా వారు వివరాలను వెల్లడించారు.

Sd/- Y. CHANDRA RUSHI B.Sc., L.L.B
Advocate & Notary, # 1-2-273, Opp: Court, Brundavan Colony, JANGAON Town & Dist. Cell: 9848430926.

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

- పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్

పాలకుర్తి : సమాజాన్ని గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ అన్నారు. శుక్రవారం పాలకుర్తిలో కిరాణం, పాన్ షాప్, బేకరి షాపులను పోలీసులతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపి పాలకుర్తిలో గంజాయి, గుడుంబా, గుట్కా రహిత, నియోజకవర్గంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గంజాయి వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. సరఫరా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తమ భూముల్లో గంజాయి మొక్కలు పండించిన వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు. గంజాయి, గుట్కా, గుడుంబాను అరికట్టడంలో స్థానికులు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు. గంజాయిని అరికట్టడంలో కృషి చేసిన పోలీసు అధికారులకు ప్రత్యేక రివార్డు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, శ్రవణ్ కుమార్, శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న సీఐ విశ్వేశ్వర్, పక్కన ఎస్సైలు

‘సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలి’

జఫర్‌గఢ్ : ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా సక్రమంగా ఖర్చు చేయాలని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం మాత్రమే వాటిని ఖర్చు చేయాలన్నారు. కొత్త సర్కార్ మాలలకు పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో దళితులకు సంబంధించిన భూములను లాక్కొని హరితహారం, పల్లెపకృతి వనాలు, శ్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న మాలలందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు భిక్షపతి, మైసయ్య, వెంకటస్వామి, సారయ్య, బల్లెపు భిక్షపతి, కందుల రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.